క్లుప్తంగా

మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు

దక్కిలి: మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ శివశంకర్ తెలిపారు. స్థానిక ఏపీ అంబేడ్కర్ గురుకులం పాఠశాల వద్ద మంగళవారం రోడ్డు పక్కన ఉన్న దుకాణదారులకు మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలకు 300 మీటర్ల దూరం వరకు ఎలాంటి మత్తు పదార్థాలను విక్రయించకూడదని దుకాణదారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీహరి ఉన్నారు.

రహదారి దాటి మా పిల్లలు వెళ్లలేరు

దొరవారిసత్రం : మండలంలోని టపాయిండ్లు ముత్రాసిపాళెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉన్న 3, 4, 5 తరగతులకు చెందిన 30 మంది విద్యార్థులను రెండు కిలోమీటర్ల దూరంలోని తల్లంపాడు పాఠశాలలో విలీనం చేశారు. దీంతో రహదారి మీదుగా తమ పిల్లలను పంపలేమంటూ విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక ఎంఈఓ కృష్ణయ్యకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విలీనం పేరుతో తీసుకున్న నిర్ణయంతో పిల్లల చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని వాపోయారు.

ఆర్‌సీడీఎస్ జిల్లా అధ్యక్షురాలిగా హారతి



హారతి రెడ్డిని సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నాయుడుపేటటౌన్: రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ(ఆర్‌సీడీఎస్) తిరుపతి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా నాయుడుపేటకు చెందిన హారతి రెడ్డి నియమితులైనట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రపురెడ్డి సురేందర్ రెడ్డి ప్రకటించారు. మహిళ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించే హారతి రెడ్డికి జిల్లా స్థాయి పదవి లభించడంతో మంగళవారం ఆమెను సన్మానించారు. సన్మానించిన వారిలో వైఎస్సార్‌సీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డితోపాటు జలదంకి మధన్ మోహన్ రెడ్డి, నాగిరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఉన్నారు.

కండలేరులో 31.397టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో మంగళవారం నాటికి 31.397 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ గజేంద్రరెడ్డి తెలిపారు. కండలేరు నుంచి సత్యసాయి గంగ కాలువకు 2300, పిన్నేరుకాలువకు 10, లోలెవల్ కాలువకు 70, హైలెవల్ కాలువకు 70, మొదటి బ్రాంచ్ కాలువకు 85 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



క్యాన్సర్‌పై సూచనలు చేస్తున్న వైద్యులు

ఓజిలి: పెదపరియ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో టీటీడీకి చెందిన శ్రీవెంకటేశ్వర వైద్యవిజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్యశిబిరాన్ని మంగళవారం కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. నాగరాజ్ పర్యవేక్షణలో నిర్వహించారు. వైద్యులు వినీషా, శివ, చైతన్యభాను, హరిత, సీహెచ్‌ఓ చలపతి, ఏఎన్‌ఎం నాగలక్ష్మి పాల్గొన్నారు.

గురుపూర్ణిమ వేడుకలు ప్రారంభం

నాయుడుపేటటౌన్: పట్టణంలోని బ్రాహ్మణవీధిలోఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో 47వ వార్షికోత్సవం, గురుపూర్ణిమ వేడుకలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. మందిరం వద్ద ఉదయం బాబాకు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి విశేష పుష్పాలంకరణలు చేపట్టారు. మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం సాయిభక్త భజన మండలి వారిచే భక్తి పాటలను నిర్వహించారు. రాత్రి ఆలయం వద్ద పిల్లలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన

చిల్లకూరు: మండలంలోని కడివేడు గ్రామ సమీపంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు మంగళవారం ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ శంకుస్థాపన చేశారు. కడివేడు ఫీడర్‌లో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉంటుండడంతో ఐదేళ్ల క్రితం మంజూరైన సబ్‌స్టేషన్ పనులను సుమారు రూ.16.32 కోట్లతో శ్రీకారం చుట్టారు.

జ్ఞానబోధకులకు సత్కారం



వాకాడు: మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి అచలబోధ ఆశ్రమంలో మంగళవారం గురుపౌర్ణమి సందర్భంగా జ్ఞానబోధ గురువులను సత్కరించారు. బాలిరెడ్డిపాళెం సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 37 మంది గురువులకు పంచెలు, టవళ్లు, చీరలు, జాకెట్లు అందజేసి పూలమాలతో ఘనంగా సత్కరించారు.



వెంకటగిరి: కేక్ కట్ చేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి తదితరులు



నాయుడుపేట: అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య, నాయకులు



గూడూరు: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, నాయకులు

చిరస్మరణీయుడు వైఎస్సార్

పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఆపద్బాంధవుడు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం వాడవాడలా ఆయనకు ఘన నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కేకులు కట్ చేసి పంచి పెట్టారు. వైఎస్సార్ రాష్ట్రానికి అందించిన సేవలను స్మరించుకున్నారు.

–సాక్షి నెట్‌వర్క్



సూళ్లూరుపేట: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, నాయకులు



సూళ్లూరుపేట: నివాళులర్పిస్తున్న ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, నాయకులు



పెళ్లకూరు: నివాళులర్పిస్తున్న ఎంపీపీ శేఖర్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం



చిల్లకూరు: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



తడ: పీహెచ్‌సీలో రొట్టెలు, పండ్లు పంచుతున్న మండల అధ్యక్షులు ఆర్ముగం, నాయకులు



డీవీ సత్రం: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న మండల కన్వీనర్ అల్లూరు రాహుల్‌రెడ్డి, నాయకులు



రాపూరు: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బొద్దు మధుసూదన్ రెడ్డి, నాయకులు



కలువాయి: వైఎస్సార్ జయంతి సందర్భంగా కేక్ కట్‌చేసి చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



బాలాయపల్లి: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళిలర్పిస్తున్న వెందోటి కార్తీక్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు



ఓజిలి: నివాళులర్పిస్తున్న నాయకులు పాదర్తి హరనాథ్‌రెడ్డి, ఎంపీపీ అరుణారెడ్డి, నాయకులు



దక్కిలి: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మండల కన్వీనర్ చింతల శ్రీనివాసులురెడ్డి, నాయకులు



చిట్టమూరు: కొత్తగుంటలో మండల అధ్యక్షుడు సన్నారెడ్డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు



కోట: కోట క్రాస్‌రోడ్డులో వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, నాయకులు



సైదాపురం: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళిలర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు రవికుమార్ యాదవ్ తదితరులు



వాకాడు: వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి, నాయకులు

మున్సిపల్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

వెంకటగిరి రూరల్: మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సీఐటీయూ నేతలు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. ఆ ఫెడరేషన్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ జీవో నెంబర్ 36 ప్రకారం మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జీతాలను పెంచాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పని



నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ కార్మికులు

చేస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామారావును వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు పెంచలయ్య, ప్రసాద్, సుబ్రమణ్యం, రమణయ్య పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

చిల్లకూరు: మండలంలోని నెలబల్లి రెట్టపల్లికి చెందిన బాలిక వైద్య ఖర్చుల నిమిత్తం చేడిమాలకు చెందిన రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు ద్వారా మంగళవారం రూ.15 వేల బాలిక తల్లి రేణుకకు ట్రస్టు ప్రతినిధులు అందించారు. నెలబల్లి రెట్టపల్లికి చెందిన కురుగొండ మణి, రేణుకల కుమార్తె గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండడంతో రాజనేని రామానాయుడు ట్రస్టు అధినేత శ్రీనివాసులు స్పందించి ఈ సాయం అందించారు.

బాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళదాం



కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి (సైదాపురం): ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అన్ని వర్గాలను దారుణంగా మోసగించిన కూటమి ప్రజా ప్రతినిధులు నేడు ఏ ముఖం పెట్టుకుని సుపరిపాలన అంటున్నారని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. పట్టణంలోని నేదురుమల్లి నివాసంలో ఎన్‌జేఆర్ భవనంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, శ్రేణులతో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. నేదురుమల్లి మాట్లాడుతూ బాబు ఏదైనా చేస్తానని ష్యూరిటీ ఇచ్చారంటే అది గ్యారంటీగా మోసమేనని విషయాన్ని ప్రజలు అంతా గ్రహించాలన్నారు. గత ఎన్నికల్లో జగనన్న కంటే రెండింతలు సంక్షేమ పథకాలు అందిస్తామంటూ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏడాది కాలం పూర్తయినా ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేదని ఆరోపించారు. రాష్ట్రంలో ఎటు చూసినా అరాచక పాలన సాగుతోందని కూటమి ప్రభుత్వం అణచివేత, కక్షపూరిత చర్యలతో ప్రజల్లో భయాందోళన నెలకొందన్నారు. అనంతరం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రసంగాన్ని వీడియో రూపంలో కార్యకర్తలకు, శ్రేణులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ బీసీ నేత డాక్టర్ బిలిగర్ల మస్తాన్ యాదవ్, జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు యోగిరాజు పాల్గొన్నారు.

విమర్శలు చేస్తే గూండాలతో దాడి చేస్తారా?

చిల్లకూరు : రాజకీయ పార్టీల నాయకులు విమర్శలు చేసుకోవడం సహజమని, విమర్శిస్తే ఇళ్లపై దాడులు చేస్తారా అని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ప్రశ్నించారు. గూడూరు పట్టణం సనత్ నగర్‌లోని ఆయన నివాసంలో మంగళవారం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి విలేకర్లతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు, తరువాత అధికార ప్రతిపక్షంలో ఉన్న విమర్శలు, ఆరోపణలు చేసుకోవడం సహజమని అన్నారు. దీన్ని వ్యక్తిగతంగా తీసుకుని ఆస్తి, ప్రాణ నష్టం కలిగించేలా గూండాల ద్వారా దాడులు చేయడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. నెల్లూరులో నివాసం ఉండే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంటిలో లేని సమయంలో గంజాయి మూకలు సుమారు 50 మందికి పైగా ఇంట్లో దూరి అక్కడ ఉన్న సామానుతో పాటుగా బయట ఉన్న కారును ధ్వంసం చేశారని అన్నారు. ఆ సమయంలో ప్రసన్న తల్లి శ్రీలక్ష్మమ్మను బెదిరించడంతో వణికి పోయారన్నారు.

అనుమతి ఇవ్వడంలోనూ ఆలస్యం

దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని నిర్వహించేందుకు ముందస్తుగా పోలీసుల అనుమతి కోరితే సోమవారం రాత్రి వరకు గూడూరు డీఎస్పీ గీతా కుమారి చూద్దామని చెప్పి అటు తరువాత ఫోన్ ఎత్తలేదని ఎమ్మెల్సీ తెలిపారు.



గూడూరు: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, వైఎస్సార్‌సీపీ నాయకులు

రాత్రి పది గంటలపైన పట్టణ సీఐ ద్వారా జయంతి వేడుకలకు అనుమతి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో పట్టణ, రూరల్, చిల్లకూరు మండల పార్టీ కన్వీనర్లు బి.శ్రీనివాసులు, మధుసూదన్‌రెడ్డి, విజయకుమార్‌రెడ్డితో పాటుగా నాయకులు చేవూరు విజయమోహన్‌రెడ్డి, మీరారెడ్డి, వాయిగండ్ల నాగరాజు, నందవరం సుబ్బారావు, మగ్దూం, సుబాన్, నాగిశెట్టి శారదమ్మ, మహిళా విభాగం నాయకులు పాల్గొన్నారు.

దాడి హేయమైన చర్య

కోట: నెల్లూరులో మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంటిపై దుండగులు చేసి దాడి హేయమైన చర్య అని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి అన్నారు. కోటలో మంగళవారం పార్టీ నాయకులతో కలసి ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో విమర్శలు అనేవి సహజమన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని ప్రసన్నకుమార్‌రెడ్డి విమర్శిస్తే రౌడీమూకలతో ఇంటిపై దాడులకు తెగబడడం దారుణమన్నారు. నాయకులు పాదర్తి రాధాక్రిష్ణా రెడ్డి, శ్రీనివాసులు, పాముల సురేంద్ర, సుధారెడ్డి, శశిరెడ్డి పాల్గొన్నారు.

దాడి అమానుషం

చిట్టమూరు : మాజీ మంత్రి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడి అమానుషమని చిట్టమూరు మండల పార్టీ నేత దేవారెడ్డి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన మంగళవారం నెల్లూరులోని నల్లపరెడ్డి నివాసంలో మాజీ మంత్రిని కలిసి పరామర్శించారు.

మహానేత జయంతి వేడుకలపైనా కుట్రలు

నాయుడుపేటటౌన్ : పేదల గుండెల్లో దేవుడిగా కొలువై ఉన్న దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించకుండా కూటమి ప్రభుత్వం అడ్డుకోవడం దుర్మార్గమని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని వైఎస్సార్ విగ్రహం వద్దకు మంగళవారం సంజీవయ్య నాయకులతో కలిసి చేరుకున్నారు. నాయకుల కంటే ముందుగా సీఐ బాబి, ఎస్‌ఐ ఆదిలక్ష్మి పోలీసులతో బస్టాండు వద్ద మోహరించారు. సీఐ బాబి సంజీవయ్యతో మాట్లాడి కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలు చేయరాదని సూచించారు. దీంతో సంజీవయ్య ఇంతకంటే దారుణం ఉంటుందా



పోలీసులతో మాట్లాడుతున్న సంజీవయ్య

అని ప్రశ్నించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్ జయంతి రోజున పేదల ఆకలి తీరుస్తున్నామని, కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టే కార్యక్రమాలను మాత్రమే చేస్తున్నామని తెలిపారు. దీన్ని కూడా అడ్డుకోవడం దారుణమని చెప్పారు.

పండ్ల తోటలతో రైతులకు ఊరట

చిల్లకూరు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల పెంపకంతో సన్న, చిన్న కారు రైతులకు కొంత ఊరటగా ఉంటుందని ఏపీడీ వరప్రసాద్ తెలిపారు. మండల ఉపాధి కార్యాలయంలో మంగళవారం ఆయన క్షేత్ర సహాయకులతో సమీక్ష నిర్వహించారు. మండలంలోని ఉడతావారిపాళెంలో నిమ్మ మొక్కలు నాటారని తెలిపారు. చిల్లకూరు మండలం తీపనూరు, ఓడూరు, ఎగువరాజుపాళెం, ఉడతావారిపాళెం గ్రామాల్లోని సుమారు 9 మంది రైతులకు చెందిన 18.35 ఎకరాల్లో ప్రస్తుతం నిమ్మ తోటలు సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. ఉపాధి ఏపీఓ గిరి, క్షేత్ర సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకంపై దృష్టి సారించాలి

ఓజిలి: రైతులు పండ్ల తోటల పెంపకంపై దృష్టి సారించాలని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు. మండలంలోని పెదపరియ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పండ్లతోటల పెంపకం కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన గురుస్వామి 1.8



నిమ్మ మొక్క నాటుతున్న రైతు

ఎకరాల భూమిలో రూ.2.5లక్షలు వెచ్చించి పండ్లతోటల పంపకం చేపడుతున్నట్లు తెలిపారు.

పండ్ల తోటల పెంపకం

కలువాయి (సైదాపురం): కలువాయి మండలంలో ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల పెంపకం కింద మంగళవారం చిపినాపి గ్రామంలో ప్రారంభించారు. గ్రామానికి చెందిన చేపల రోశయ్య రెండెకరాల పొలంలో 220 నిమ్మ మొక్కలు నాటినట్లు ఉపాధి హామీ ఏపీఓ సునీల్ తెలిపారు.

శ్రీధనమల్లిలో సీపీఎం నాయకుల పర్యటన

దొరవారిసత్రం: మండలంలోని శ్రీధనమల్లి గ్రామంలో తిరుపతి జిల్లా సీపీఎం కార్యదర్శి వందవాసి నాగరాజు ఆధ్వర్యంలో నాయకులు పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలోని ప్రజలు, రైతులు, కార్మికులను మోసం చేస్తున్నాయన్నారు. సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలం ప్రాంతాల్లో అధిక సంఖ్యలో కిడ్నీ రోగులు ఉన్నారు. వీరి కోసం సూళ్లూరుపేటలో కిడ్నీ రోగుల కోసం 100 పడకల ఆస్పత్రిని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునెయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో మరో ఇద్దరు అరెస్ట్

సూళ్లూరుపేట : గంజాయి కేసులో మరో ఇద్దరు యువకులను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ మురళీకృష్ణ మీడియాతో మాట్లాడుతూ గత నెల 27న 20 కిలోల గంజాయి రవాణా చేస్తుండగా ఐదుగురిని పట్టుకున్నామన్నారు. అయితే మరో ఇద్దరు పారిపోయారని తెలిపారు. ఆ ఇద్దరిని పట్టణ శివార్లలో అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. పట్టణంలోని బొగ్గులకాలనీకి చెందిన నల్లూరు అజిత్‌కుమార్ (26), తడమండలం కారూరుకి చెందిన గురుకులకండ్రిగ రాకేష్ (20)ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.